



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 3 | సంచిక : 249 | మే 6 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011,9603969335




## ఇసుక మాఫియా, మొరం మాఫియాపై

# మన దునియా కధనాలకు స్పందన

## కదిలిన జిల్లా యంత్రాంగం

## అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం

చట్ట వ్యతిరేక రవాణాకు చెక్ పెట్టాం

**పర్తట్ల:** ఒక జేసీబీ, నాలుగు లారీలు మొరం సీజ్




**వెల్పూర్:** రెండు ఇసుక లారీలు సీజ్ – పోలీసులు




- ఇసుక, మొరం అక్రమ తవ్వకాలపై కదిన చర్యలు
- అక్రమ రవాణా లారీల సీజ్
- అనుమతులు లేకుండా రవాణా చేస్తే కేసులు

### మన దునియా వార్తకు స్పందన

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఇసుక, పర్రమట్టి, మొరం నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణాపై మన దునియా పత్రికలో "మామూళ్లు ఇక్కడ మామూలే" అని శీర్షికతో వచ్చిన వరస కథనాలపై జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి చర్యలు చేపట్టింది.

- బాల్కొండ నియోజకవర్గం పర్తట్ల మండలం కేంద్రంలో అక్రమ మొరం తవ్వకాలపై దాడి.
- పర్తట్లలో ఒక జేసీబీ, నాలుగు లారీలు సీజ్ చేసి పోలీస్ స్టేషనలో చటేసారు.
- వెల్పూర్ మండలంలో అర్ధరాత్రి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమవాచరం అందుకున్న పోలీసులు రెండు లారీలను సీజ్ చేసారు.

### ఇసుక మొరం దందాలపై మన దునియా వరుస కథనాలతో స్పందన:

కదిలిన జిల్లా యంత్రాంగం

ఇసుక మాఫియా, మొరం మాఫియా ఉక్కు పాదం

ఏర్గట్ల ఒక జెసిబి, నాలుగు లారీలు. మొరం సీజ్

వేల్పూర్ లో రెండుఇసుక లారీలు సీజ్ పోలీసులు.

మన దునియా,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:మే 04

మన దునియా ,వార్తకు స్పందన

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గలలో ఇసుక ఎర్ర మట్టి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా పై మన దునియా, పత్రికలో మామూళ్ళు ఇక్కడ మామూలే అని శీర్షికతో వచ్చిన వార్తకు నిజామాబాద్ జిల్లా జిల్లాలో ని ప్రభుత్వ యంత్రాంగం కదిలింది బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం కేంద్రంలో అక్రమంగా మొరం తవ్వకాలపై అధికారులు ఉక్కు పాదం మోపారు. ఏర్కట్ల ఒక జెసిబి నాలుగు లారీలు పోలీసులు పక్కా సమాచారం అందుకొని దాడి చేసి పోలీస్ స్టేషన్లో సీజ్ చేశారు. ఎవరైనా అనుమతులు లేకుండా మొరం ఇసుక తరలిస్తే వారికి పీడియా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు పోలీసులు. పోలీస్ కమిషనర్, ఆదేశాలనుసారం వేల్పూర్ మండలం అర్ధరాత్రిలో అక్రమ రవాణా జరుగుతుందని పక్క సమాచారం అందుకున్న వేల్పూరు పోలీసులు ఇసుక రెండు లారీలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు . పేకాట, మరియు ఇసుక మొరం అనుమతులు లేకుండా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాలు పెడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి. లేదా 100 నెంబర్ కు డయల్ చేయండి. వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

### ప్రజలకు విజ్ఞప్తి

పేకాట, ఇసుక, మొరం లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గురించి సమవారం ఇవ్వండి.

**100 డయల్ చేయండి**

వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## తెలంగాణ రాజకీయాల్లో వేడి: ఒకే రోజున బీఆర్ఎస్, కాంగ్రెస్ భారీ రైతు సభలు

మన దునియా,హైదరాబాద్:మే 05

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సు మరియు అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన "కిసాన్ మేళా" కార్యక్రమాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ భారీ స్థాయిలో రైతు సంగ్రామ సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించిన పార్టీ జెండాలు, తోరణాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తొలగించడంపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ ప్రేరిత చర్యగా భావిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇక ప్రధాన రాజకీయ చర్చకు కారణమైన అంశం మే 6న




## మే 16న విజయ్ ముఖ్యమంత్రి ప్రమాణం? టీవీకేకు మద్దతు సమీకరణ వేగం

మన దునియా,తమిళనాడు,మే 05

తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నటుడు–రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మ్యాజిక్ ఫిగర్‌కు ఇంకా 10 స్థానాలు దూరంలో ఉంది. అధికారాన్ని దక్కించుకునేందుకు


2





## బిగ్ బ్రేకింగ్: గన్‌పాయింట్ దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ ఫోకస్ – – 2 కోట్ల ప్రాపర్టీ దొంగతనం... 50 గంటలు గడిచినా జాడ లేదు!

మన దునియా,హైదరాబాద్,మే 05

సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగడంతో కరీంనగర్‌లో జరిగిన సంచలన గన్‌పాయింట్ దోపిడీ కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ జిల్లాలోని పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన ఈ ఘటనలో రెండు కోట్ల ప్రాపర్టీ దొంగతనం జరగగా, 50 గంటలు గడిచినా నిందితుల ఆచూకీ లభించకపోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసును అత్యంత సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వెంటనే కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.




## ఫీజుల పేరిట 'ప్రైవేటు' దోపిడీ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

మోపాల్లో 'ప్రైవేటు' దోపిడీ..

ఫీజుల మోతతో బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

ఫీజుల దందా.. పట్టించుకోని ఎంఈఓ, డీఈఓ

10–15 శాతం ఫీజుల పెంపు..

సామాన్యుడికి విద్య దూరం

'ప్రైవేటు' ఇష్టారాజ్యం.. విద్యాశాఖ మౌనం

పిల్లల చదువుల కోసం అప్పుల పాలవుతున్న తల్లిదండ్రులు


(మిగతా 2వ పేజీలో..)




మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## మే 16న విజయ్ ముఖ్యమంత్రి ప్రమాణం?

## టీవీకేకు మద్దతు సమీకరణ వేగం

టీవీకే మద్దతు సమీకరణపై దృష్టి సారించింది. ఈ క్రమంలో రాహుల్ గాంధీతో విజయ్ జరిపిన చర్చలు కీలకంగా మారాయి. కాంగ్రెస్ పార్టీకి లభించిన 5 సీట్లు ప్రభుత్వ ఏర్పాటులో నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి సానుకూల సంకేతాలు రావడం టీవీకేకు ఊతమిచ్చే అంశంగా మారింది.ఇక పీఎంకే, వీసీకే, సీపీఎం వంటి చిన్న పార్టీల మద్దతు కూడగట్టేందుకు కూడా టీవీకే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ పార్టీల మద్దతు లభిస్తే విజయ్‌కు అవసరమైన మెజారిటీ సాధించడం సులభమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా గవర్నర్‌ను కలవడం, మద్దతు లేఖలు సమర్పించడం వంటి చర్యలు త్వరలోనే జరిగే అవకాశం ఉంది. అన్ని రాజకీయ సమీకరణలు అనుకూలిస్తే మే 16వ తేదీన విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అయితే ఈ అంశంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. మద్దతు స్పష్టత వచ్చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## తెలంగాణ రాజకీయాల్లో వేడి: ఒకే రోజున బీఆర్ఎస్, కాంగ్రెస్ భారీ రైతు సభలు

జరుగుతున్న సమాంతర కార్యక్రమాలు. అదే రోజున బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు జరుగుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం "కిసాన్ మేళా" నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఒకే రోజున రెండు ప్రధాన రాజకీయ కార్యక్రమాలు జరగడం యాదృచ్ఛికమా లేదా వ్యూహాత్మక రాజకీయ కౌంటర్ ప్లాన్‌లో భాగమా అన్న అంశంపై చర్చ కొనసాగుతోంది.ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్గాలు దీనిని తమ సభ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నంగా అభివర్ణిస్తుండగా, కాంగ్రెస్ వర్గాలు మాత్రం రైతుల సంక్షేమం కోసం చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలకు రాజకీయ రంగు అద్దడం సరికాదని అంటున్నాయి.ఇదే తరహా పరిణామాలు గతంలోనూ చోటుచేసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ఇటీవల జగిత్యాలలో బీఆర్ఎస్ సభ జరుగుతున్న సమయంలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సభ నిర్వహించడంపై కూడా అప్పట్లో చర్చ జరిగింది.ఈ వరుస పరిణామాల నేపథ్యంలో, రాష్ట్ర రాజకీయాల్లో సభల సమన్వయం, సమాంతర కార్యక్రమాల వ్యూహాలపై కొత్త చర్చ మొదలైంది. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు ప్రజల దృష్టిని ప్రభావితం చేసేలా ఉన్నాయా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తానికి, రైతు సభల చుట్టూ రాజకీయ ఉష్ణోగ్రత మరింత పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

## బిగ్ బ్రేకింగ్: గన్‌పాయింట్ దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ ఫోకస్ -- 2 కోట్ల ప్రాపర్టీ దొంగతనం... 50 గంటలు గడిచినా జాడ లేదు!

దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కూడా హెచ్చరించినట్లు తెలుస్తోంది.

"నందుర్బార్" క్లూ తో కొత్త మలుపు

ఘటనా స్థలంలో దుండగులు వదిలేసిన బ్యాగుపై "ఐ లవ్ నందుర్బార్" అని రాసి ఉండటం కేసులో కీలక క్లూగా మారింది. దీంతో మహారాష్ట్రలోని నందుర్బార్ ప్రాంతంతో సంబంధం ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. 16 బృందాలుగా గాలింపు -- రాష్ట్ర సరిహద్దులు దాటి అన్వేషణ ందితులను పట్టుకునేందుకు పోలీసులు 16 బృందాలుగా విభజించి, దాదాపు 100 మంది సిబ్బందితో రాత్రింబవళ్లు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి కూడా అన్వేషణ విస్తరించారు. సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డుల విశ్లేషణ ద్వారా నిందితుల కదలికలను ట్రాక్ చేసే ప్రయత్నాలు వేగవంతమయ్యాయి.ప్రజల్లో భయాందోళన -- వ్యాపారుల ఆందోళన నగరంలో తుపాకులతో దోపిడీ జరగడం స్థానిక ప్రజల్లో భయాందోళనలకు దారి తీసింది. ముఖ్యంగా వ్యాపార వర్గాలు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.ఈ కేసు త్వరగా ఛేదించడమే ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారింది.

## విజయ్ మా పార్టీ మద్దతు కోరారు: ఢిల్లీలో కీలక భేటీ తర్వాత కేసీ వేణుగోపాల్ ప్రకటన

**విజయ్ అభ్యర్థనపై చర్చించడానికి ఖర్గే, రాహుల్ గాంధీ, సీనియర్ల సమావేశం**

**సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీ వేణుగోపాల్**

**విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తమిళనాడు యూనిట్‌దేనని స్పష్టీకరణ**



తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ తమ మద్దతును కోరిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన బలం 118. టీవీకే 108 సీట్లు సాధించినప్పటికీ, మరో పదిమంది ఎమ్మెల్యేల అవసరం ఉంది. ఈ క్రమంలో డీఎంకే కూటమిలోని కాంగ్రెస్, వీసీకే, వామపక్షాలు మద్దతును టీవీకే కోరవచ్చనే ప్రచారం జరిగింది.తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం మద్దతు కావాలంటూ విజయ్ కాంగ్రెస్ పార్టీని సంప్రదించారని తెలిపారు. అయితే విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూనిట్ అని స్పష్టం చేశారు. ఈ మేరకు, నిర్ణయం తీసుకోవాల్సిందిగా తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కు ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ఒక పార్టీ నిర్ణయం తీసుకోవడానికి ముందు రాజకీయ వ్యూహం, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, విజయ్ అభ్యర్థనపై చర్చించడానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన నివాసంలో సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ, తమిళనాడు పార్టీ ఇన్‌ఛార్జ్ గిరిష్ చోడంగర్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం కేసీ వేణుగోపాల్ పైవిధంగా స్పందించారు.

# ఫీజుల పేరిట 'ప్రైవేటు' దోపిడీ

# విద్యాసంస్థల ఇష్టారాజ్యం





**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో ని ప్రైవేటు పాఠశాలలు ఫీజుల పేరిట తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన సంస్థలు కాస్తా.. లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, గత ఏడాదితో పోలిస్తే ఈ విద్యాసంవత్సరం ఏకంగా 10నుంచి 15 శాతం వరకు ఫీజులను పెంచి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసరాల ధరలు పెరిగి జీవనం భారంగా మారిన త రుణంలో,ప్రైవేటు స్కూళ్ల ఫీజుల భారం తల్లిదండ్రులను కోలుకోలేని దెబ్బ తీస్తోంది.

**అదనపు వసూళ్ల పర్వం..**

కేవలం ట్యూషన్ ఫీజుతోనే ఆగకుండా పుస్తకాలు, యూనిఫామ్, ట్రాన్స్పోర్ట్, బిల్డింగ్ ఫండ్, డెవలప్మెంట్ ఛార్జీల పేరుతో ప్రతి విద్యార్థి నుంచి వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి కనీసం రూ.20 వేల నుంచి రూ.35వేల వరకు చెల్లించా ల్సి వస్తోందని, ఇది కాకుండా స్పెషల్ యాక్టివిటీస్ పేరిట మళ్ళీ బాదుడు తప్పడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు తెచ్చి మరీ ఫీజులు కట్టాల్సిన దుస్థితి నెలకొందని, కొందరుతల్లిదండ్రులు తట్టుకోలేక తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు సిద్ధమవుతున్నారు.

**నిబంధనలు గాలికి.. అధికారులు మౌనం..**

ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం స్పష్టమైన జీవోలు జారీ చేసినప్పటికీ, మోపాల్ మండలంలో అవి ఎక్కడా అమలు కావడం లేదు. ఫీజులు పెంచే ముందు విద్యాశాఖ నుంచి అనుమతులు తీసుకోవాలనే నిబంధనను యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. ఇంత జరుగుతున్నా మండల విద్యా ధికారి గానీ, జిల్లా విద్యాధికారి గానీ కనీసం తనిఖీలు చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అధి కారుల పర్యవేక్షణ లోపం వల్లే యాజమాన్యాలు ఇంత ధైర్యంగా ఫీజులు పెంచుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వం స్పందించాలి..

విద్యను వ్యాపారంగా మార్చి, తల్లిదండ్రుల బలహీనతను సొమ్ము చేసుకుంటున్న పాఠశాలలపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, ఫీజుల విషయంలో పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి మోపాల్ మండలంలోని ప్రైవేటు స్కూల్ లపై విచారణ జరిపి, అదనపు ఫీజుల భారం నుంచి తల్లిదండ్రులను కాపాడాలని బాధితులు కోరుతున్నారు.

## బెంగాల్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం.. మోదీకి ట్రంప్ అభినందనలు.. అంతర్జాతీయ మీడియా కథనాలు

**15 ఏళ్ల మమతా బెనర్జీ పాలనకు ముగింపు**

**ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

**ప్రజా శక్తి సాధించిన విజయమని అభివర్ణించిన ప్రధాని మోదీ**

**ఇది బీజేపీ ఏడేళ్ల కృషి ఫలితమన్న విశ్లేషకులు**



పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ చరిత్రాత్మక, నిర్ణయాత్మక విజయం సాధించింది. ఈ అపూర్వ గెలుపుపై ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభినందనలు తెలిపారు. ఈ విజయాన్ని వైట్‌హౌస్ "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించింది. "భారత్‌కు మోదీ వంటి నాయకుడు ఉండటం అదృష్టమని, ఆయన నాయకత్వంపై తమకు ఎంతో అభిమానం ఉందని గత నెల ఫోన్ సంభాషణలో ట్రంప్ ప్రధానితో చెప్పారని" వైట్‌హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ తెలిపారు.ఈ విజయంతో పశ్చిమ బెంగాల్‌లో సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనకు తెరపడింది. వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం, ఈ ఫలితం ప్రధాని మోదీకి తన మూడో పర్యాయ పాలన మధ్యలో రాజకీయంగా మరింత బలాన్ని చేకూర్చింది.ఈ విజయం అనంతరం ఢిల్లీలో మద్దతుదారులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. "బెంగాల్ భవిష్యత్తులో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రజాశక్తి గెలిచింది. బీజేపీ సుపరిపాలన రాజకీయాలకు ప్రజలు పట్టం కట్టారు. పశ్చిమ బెంగాల్ ప్రజలందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని ఆయన అన్నారు.మోదీ ఇప్పటివరకు గెలిచిన అత్యంత కఠినమైన రాజకీయ క్షేత్రాల్లో ఇది ఒకటని బీబీసీ తన కథనంలో పేర్కొంది. ది గార్డియన్ రిపోర్ట్ ప్రకారం, ఇది బీజేపీ నాయకత్వం ఏడేళ్లుగా పన్నిన వ్యూహం ఫలితమని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌కు చెందిన రాహుల్ వర్మ విశ్లేషించారు. "బెంగాల్‌లో బీజేపీకి బలమైన, వ్యవస్థీకృత నిర్మాణం ఉంది. హిందూ ఓట్ల ఏకీకరణ జరగకుండా ఇంతటి విజయం సాధ్యమయ్యేది కాదు" అని ఆయన వివరించారు. చాలా కాలంగా ప్రాంతీయ, వామపక్ష రాజకీయాలకు కంచుకోటగా ఉన్న బెంగాల్‌లో బీజేపీ విజయం భారత రాజకీయ చిత్రపటంలో ఒక ముఖ్యమైన మార్పు అని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

## నేను సీఎం పదవికి రాజీనామా చేయను... మేం ఓడిపోలేదు: మమతా బెనర్జీ



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పూర్తిగా తిరస్కరించారు. తాను సీఎం పదవికి రాజీనామా చేయబోనని, తాము ఓడిపోలేదని అన్నారు. ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఇది "ప్రజాస్వామ్య హత్య" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. తాము ఈ ఫలితాలను చట్టబద్ధమైన ఓటమిగా అంగీకరించబోమని స్పష్టం చేశారు.కోల్‌కతాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో బీజేపీ దాదాపు 100 స్థానాలను అక్రమంగా దొంగిలించిందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్, కేంద్ర బలగాలు పక్షపాతంగా వ్యవహరించాయని, దాదాపు 90 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి కుట్రపూరితంగా తొలగించారని విమర్శించారు.తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లోనూ ఓటమి పాలైనప్పటికీ, తాను రాజీనామా చేయబోనని మమత స్పష్టం చేశారు. తన రాజకీయ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై నిజ నిర్ధారణకు 15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రానికి వెళ్తున్న సమయంలో తన కారును అడ్డుకుని, తనపై భౌతిక దాడికి యత్నించారని ఆమె ఆరోపించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు గూండాల్లా వ్యవహరించాయని మండిపడ్డారు.ఈ క్లిష్ట సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ వంటి 'ఇండియా' కూటమి నేతలు తనకు ఫోన్ చేసి మద్దతు తెలిపారని మమత వెల్లడించారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 సీట్లు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకోగా, టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల రోజును బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక 'చీకటి రోజు'గా ఆమె అభివర్ణించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ఉపాధి కూలీలకు రక్షణ ఏది? కామన్ పల్లిలో ఉపాధిహామీ కూలీకి తీవ్ర గాయాలు!!

**ఖానాపూర్ ఆర్సి,మే 05,(మన దునియా ప్రతినిధి)**

ప్రభుత్వం ప్రతీ ఏటా ఉపాధి హామీ పనుల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా,క్షేత్రస్థాయిలో కూలీల ప్రాణాలకు మాత్రం గ్యారెంటీ లేకుండా పోతోంది.అధికారుల నిర్లక్ష్యం వెరసి ఓ పేద కూలీకి తీవ్ర గాయాలైన ఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది.

అసలేం జరిగింది?

మండలంలోని కామన్ పల్లి గ్రామానికి చెందిన మునిగేల లలిత (55) అనే మహిళా కూలీ మంగళవారం ఉపాధి హామీ పనులకు వెళ్లింది.ఎండ తీవ్రతకు తోడు పని ఒత్తిడి వల్లనో లేదా ఆవరణలో ఉన్న ఇబ్బందుల వల్లనో కానీ,ఆమె ప్రమాదవశాత్తూ కింద పడిపోయింది.ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే తోటి కూలీలు 108 వాహనానికి సమాచారం అందించగా,సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి లక్షెట్టిపెట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అధికారుల నిర్లక్ష్యం..కూలీల ప్రాణాలతో చెలగాటం!

ఈ ఘటన కేవలం ప్రమాదం మాత్రమే కాదు,అధికారుల ఘోర వైఫల్యానికి నిదర్శనం.నిబంధనల ప్రకారం ఉపాధి పనులు జరిగే చోట ఉండాల్సిన కనీస సౌకర్యాలు గాలికి వదిలేశారు.

ఏపీఓ నిబంధనలు కాగితాలకే పరిమితమా?

ఉపాధి హామీ చట్టం ప్రకారం పనులు జరిగే చోట కూలీల రక్షణ కోసం కొన్ని కనీస నిబంధనలు పాటించాలి.కానీ కామన్‌పల్లిలో ఏ ఒక్కటీ అమలు కావడం లేదు.

దప్పిక తీర్చే నీరు లేదు:-

మండుతున్న ఎండల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటుతున్నా,కూలీలకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం అధికారుల క్రూరత్వానికి నిదర్శనం.

మాయమైన ఫస్ట్ ఎయిడ్ కిట్:-

ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే వాడాల్సిన ప్రథమ చికిత్స కిట్ అక్కడ



అందుబాటులో లేదు.కనీసం కట్టు కట్టడానికి పట్టీ లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

"మా రెక్కల కష్టంతో రికార్డులు నింపుకుంటున్న అధికారులు..మా ప్రాణాలు పోతుంటే ఏసీ గదుల్లో కూర్చుంటారా?" అంటూ తోటి కూలీలు అధికారులపై నిప్పులు చెరుగుతున్నారు.

డిమాండ్ బాధ్యత వహించాల్సిందే!

మునిగేల లలితకు జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ఉపాధి హామీ అధికారులదే.క్షేత్రస్థాయిలో సౌకర్యాలను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం వహించినందుకు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.గాయపడిన కూలీకి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి,మెరుగైన వైద్యం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

హెచ్చరిక:-

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను చక్కదిద్దాలి.లేనిపక్షంలో కూలీల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ప్రజాగ్రహం ఎదుర్కోక తప్పదు!

# 'ఉపా' కేసులో బద్రి, రాజేందర్‌లకు విముక్తి

**"నిషేధిత జాబితాలో లేని పార్టీ పేరిట కేసులా?" -- పులి సత్యనారాయణ నిశిత వాదన**

**"పుస్తకాలు చదవడం నేరమా..? సాహిత్యంపై అక్రమ ముద్ర వేస్తారా..?"**

**"అక్రమ మైనింగ్‌పై కలం పట్టినందుకే రాజేందర్‌పై కక్ష సాధింపు!" -- డా. జిలుకర శ్రీనివాస్**

**"ప్రశ్నించే గొంతుకైన బద్రీ'ఉపా' ఉచ్చు ఉద్యమకారుడిని అణచివేసే కుట్ర!"**

అక్రమ నిర్బంధాలు, కక్షపూరిత కేసులు ప్రజాస్వామ్య గొంతుకను నొక్కలేవని మరోసారి నిరూపితమైంది. గత కొంతకాలంగా ఉత్కంఠ రేపిన కంచెర్ల బద్రి, దామెర రాజేందర్‌లపై నమోదైన ఖ్యూఫ్రాూ (ఉపా) కేసును హనుమకొండ జిల్లా సెషన్స్ కోర్టు కొట్టివేసింది. సాక్ష్యాధారాలు లేని ఆరోపణలతో బనాయించిన ఈ కేసు నిలబడదని స్పష్టం చేస్తూ, గౌరవ న్యాయమూర్తి శ్రీమతి మంత్రి రామకృష్ణ సునీత నిందితులను నిర్దోషులుగా

పోలీసుల కథనం ప్రకారం.. మావోయిస్టు పార్టీ జగన్ వర్గం పేరుతో ఒక వ్యాపారిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని చూశారన్నది ప్రధాన ఆరోపణ. కాళోజీ కూడలిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఉస్మానియా వర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్, అప్పటి డీఎస్‌యూ నాయకుడు కంచెర్ల బద్రి, జర్నలిస్టు దామెర రాజేందర్ పారిపోతుండగా పట్టుకున్నామని, వారి వద్ద మావోయిస్టు లెటర్ ప్యాడ్‌లు, విప్లవ సాహిత్యం లభించాయని పోలీసులు ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుల తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ, డాక్టర్ జిలుకర శ్రీనివాస్ బలమైన వాదనలు వినిపించారు. "పోలీసులు చెబుతున్న మావోయిస్టు పార్టీ పేరు అసలు నిషేధిత జాబితాలోనే లేదు. ఇక సాహిత్యం అంటారా..? పోలీసులు జప్తు చేశామంటున్న పుస్తకాలు చాలావరకు నా ఆఫీసులోనే ఉన్నాయి. చదవడం నేరం ఎలా అవుతుంది..?" అని ఆయన ప్రశ్నించారు. "ఇది ముమ్మాటికీ కక్షసాధింపు చర్య. విద్యార్థి సమస్యలపై గళమెత్తుతున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కంచెర్ల బద్రిని, వరంగల్‌లో సాగుతున్న



అక్రమ మైనింగ్‌పై కలం ఎత్తిన జర్నలిస్టు దామెర రాజేందర్‌ను భయభ్రాంతులకు గురిచేయడానికే ఈ తప్పుడు కేసులు మోపారు." అని న్యాయస్థానానికి వివరించారు. ఉభయ పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పోలీసుల ఆరోపణల్లో పసలేదని తేల్చి చెప్పింది. నిందితులపై మోపిన సెక్షన్లకు తగిన ఆధారాలు చూపడంలో ప్రాసిక్యూషన్ విఫలమవడంతో, వారిని నిర్దోషులుగా విడుదల చేస్తూ తీర్పునిచ్చింది.

"సత్యమే జయించింది..!"

తీర్పు అనంతరం కంచెర్ల బద్రి, దామెర రాజేందర్ మాట్లాడుతూ.. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న వారిపై 'ఉపా' వంటి కఠిన చట్టాలను ప్రయోగించి నోరు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని, చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. ఈ తీర్పు అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోరాడుతున్న పౌర సమాజానికి ఒక పెద్ద ఊరటగా నిలిచింది. కంచెర్ల బద్రి మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించగా, దామెర రాజేందర్ జర్నలిస్టుగా సామాజిక అక్రమాలను ఎండగడుతున్నారు.

## ప్రసన్నాంజనేయం స్వామి దేవాలయం పద్మాక్ష గుడి

**హనుమకొండ మన దునియా**

దివి 5- 5-2026 మంగళవారము రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయము పంచామృత అభిషేకము అలంకరణ అర్చనలు బంతి పూలతో అలంకరించడమైనది 400 కిలోలతో లడ్డు నివేదన స్వామివారికి చేయనైనది దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు భాస్కరాచార్యులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించినారు బ్రహ్మోత్సవాల 4రోజు రుద్ర నవగ్రహ హోమము



జరిపించడమైనది మధ్యాహ్నము 12 గంటలకు భజన కార్యక్రమం అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది దాదాపు 600 మందికి బిక్ష ఏర్పాటు చేస్తున్నాము భక్తుల సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుచున్నాము అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు తోట పవన్ కర్రు దశరథ్ కుమార్ గంద్రతి సుధాకర్ సత్యం వంశీ అనిల్ కుమార్ తుమ్మేటి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు





## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**మన దునియా, వాజేడు ,మే5**

భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా రైతు వారోత్సవం సందర్భంగా ఉద్యాన పంటల సాగు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంపెంపుకొరకు ప్రత్యామ్నాయములు పంటల సాగు నియోజకవర్గంలో కూడా పంటలు పండించాలని రైతులకు అవగాహన కలిగిస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు రైతులు దన దిన అభివృద్ధి చెందాలని అధికారులతో సమన్వయంతో రైతులు ముందుకు వెళ్లి పంట సాగు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు యువత నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రానున్న 3 రోజులు జాగ్రత్త.. ద్రోణి ప్రభావం.. తెలుగు రాష్ట్రాల్లో పిడుగులు పడే ఛాన్స్...



**మన దునియా,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ:మే 05**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వాతావరణం చిత్రవిచిత్రంగా మారుతోంది. ఒకవైపు భానుడు తన ప్రతాపం చూపిస్తుంటే, మరోవైపు అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకొచ్చి వానలు కురుస్తున్నాయి.రానున్న మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అటు ఎండలు, ఇటు ఉరుములతో కూడిన వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం విదర్భ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా తమిళనాడు వరకు ఒక వాతావరణ ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కూడా ఈదురుగాలులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 50-60 కిమీ వరకు ఉండవచ్చని హెచ్చరించారు.

నిప్పులు చెరుగుతున్న ఎండలు

వర్షాల సంగతి పక్కన పెడితే, రాష్ట్రంలో ఎండల తీవ్రత భయంకరంగా ఉంది. సోమవారం కృష్ణా జిల్లా పెద్దపారుపూడిలో అత్యధికంగా 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దాదాపు 16 జిల్లాల్లోని 74 మండలాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల మార్కును దాటేశాయి. విజయవాడ, నంద్యాల, నెల్లూరు వంటి నగరాల్లో ఉక్కపోత, వేడిగాలుల ప్రభావం ఎక్కువగా ఉంది. వర్షం కురిసే ముందు వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు నీరసానికి గురవుతున్నారు.

తెలగాణలోనూ ఇదే పరిస్థితి

తెలంగాణలో కూడా వాతావరణం అనిశ్చితంగా ఉంది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో మధ్యాహ్నం వరకు ఎండ దంచికొడుతుంటే, సాయంత్రం అయ్యేసరికి ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగళ్ల వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఎండల తీవ్రత 42 డిగ్రీలకు పైగా నమోదవుతోంది. ఇక్కడ కూడా ద్రోణి ప్రభావంతో గాలిలో తేమ పెరిగి ఉక్కపోత విపరీతంగా ఉంటోంది.

ప్రజలకు, రైతులకు కీలక సూచనలు

వాతావరణంలో చోటు చేసుకుంటున్న ఈ ఆకస్మిక మార్పుల వల్ల పిడుగులు పడే ప్రమాదం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా రైతులు, పశుకాపరులు వర్షం పడే సమయంలో చెట్ల కింద గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఉండకూడదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. బలమైన ఈదురుగాలుల వల్ల విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడటం శ్రేయస్కరం కాదని తెలిపారు. ఎండల నుంచి రక్షణ కోసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## పదేళ్ల తరువాత కేరళంలో బీజేపీ బోణీ.. ఎన్ని సీట్లంటే?


**మన దునియా,కేరళ:మే 05**




కేరళంలో పదేళ్ల తర్వాత బీజేపీ ఖాతా తెరిచింది. కేరళలోని నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. నేమోంలో రాజీవ్ చంద్రశేఖర్ 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్ లో బీబీ గోపకుమార్ 4,398, కాళకూటంలో మాజీ మంత్రి వి.మురళీధరన్ 428 ఓట్ల తేడాతో విజయం సాధించారు. కేరళంలో మొత్తం 140 స్థానాలుండగా యూడీఎఫ్ 102, ఎల్డీఎఫ్ 35 స్థానాల్లో గెలిచింది.

## రేపు రాత్రి వరకు మంచినీటి సరఫరా నిలిపివేత

**మన దునియా,జోగులాంబ గద్వాల జిల్లా:మే 05**


పత్రిక ప్రకటన.

గద్వాల జిల్లా ప్రజలకు చేయుమనవి ఏమనగా రేవులపల్లి, ధరూర్ మండలంలో నీటి శుద్ధి కర్మాగారం 05.05.2026 నాడు 04:00 pm నుండి 06.05.2026 రాత్రి వరకు శుభ్రపరుస్తున్నాము. కావున శుద్ధి చేసిన నీటి సరఫరా ఉండదు. కాబట్టి పత్రిక ద్వారా తెలియజేయగలరని భావిస్తున్నాము.

ఇట్లు
(జి.రవి చంద్రకుమార్ రెడ్డి)
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
మిషన్ భగీరథ, గ్రిడ్ గద్వాల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రజలకు అధికారులు ముఖ్య గమనిక,గద్వాల్ పట్టణానికి మంచినీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్లకు అత్యవసర మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టేందుకు చేపడుతున్న ఈ అత్యవసర పనుల కారణంగా, ఈరోజు (మంగళవారం) సాయంత్రం 04:00 గంటల నుండి రేపు (బుధవారం) రాత్రి వరకు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ అంతరాయం వల్ల అయిజ పట్టణంలోని అన్ని వార్డులకు నీటి సరఫరా నిలిచిపోనుంది. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు అవసరమైన నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ బి. రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నిందితుడిని గుర్తిస్తే సమాచారం ఇవ్వండి

**మన దునియా,హనుమకొండ, బొక్కలగడ్డ:మే 05**



హనుమకొండ నగరంలోని బొక్కలగడ్డలో ఈరోజు ఉదయం చైన్ స్నాచింగ్ కలకలం సృష్టించింది. సిటిజన్ ఫంక్షన్ హాల్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను లక్ష్యంగా చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తి, వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును లాక్కొని పరారయిన సంఘటన సంబంధించి సిసి కెమెరాల ఆధారం గుర్తించిన చైన్ స్నాచింగ్ పాల్పడిన నిందితుడి చిత్రాన్ని హన్మకొండ పోలీసులు విడుదల చేశారు. గ్రీన్ కలర్ టీ షర్ట్, నల్ల ప్యాంట్, క్యాప్ ధరించిన నిందితుడిని ఎవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ శివ కుమార్ తెలిపారు.

## రంగంలోకి సీఎం రేవంత్ రెడ్డి ??

**- 2 కోట్లు దోపిడీ... 50 గంటలు దాటినా జాడ లేదు**

**- కరీంనగర్‌లో గన్‌పాయింట్ దోపిడీ కేసు ... సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం**

**- 16 బృందాలు... రాష్ట్ర సరిహద్దులు దాటి గాలింపు**

**మన దునియా,హైదరాబాద్:మే 05**

హైదరాబాద్ న్యూస్ డెస్క్ :-

కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ షాపు గన్‌పాయింట్ దోపిడీ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 48 గంటలు గడిచినా నిందితుల ఆచూకీ దొరకకపోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం.

**సీఎం సీరియస్... అధికారులకు ఆదేశాలు !!**

ఈ ఘటనను సీఎం రేవంత్ రెడ్డి అత్యంత సీరియస్‌గా తీసుకున్నారని తెలిసింది. కేసును వేగంగా ఛేదించి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

**కీలక క్లూ -- "నందుర్బార్" లింక్ !!**



ఘటనా స్థలంలో దుండగులు వదిలేసిన బ్యాగుపై "ఐ లవ్ నందుర్బార్" అని రాసి ఉండటం కేసులో కీలక మలుపుగా మారింది. దీంతో మహారాష్ట్రలోని ప్రాంతంతో సంబంధం ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోంది. దొంగలను పట్టుకునేందుకు 16 ప్రత్యేక బృందాలు, దాదాపు 100 మంది పోలీసులు రాత్రింబవళ్లు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి కూడా అన్వేషణ విస్తరించింది. సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా విశ్లేషణ ద్వారా నిందితుల కదలికలను ట్రాక్ చేసే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.నగరంలో తుపాకులతో దోపిడీ జరగడం ప్రజల్లో భయాందోళనలకు దారి తీసింది. వ్యాపార వర్గాలు భద్రతపై తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.

## మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగు ల శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి నా టి ఆర్ ఎస్ మాజీ జడ్పీ చైర్మన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి





**మన దునియా ,వాజేడు, మే 5**

మంగ పేట మండలం నరసింహ సాగర్ మాజీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు మాజి జడ్పి చైర్మన్ ప్రస్తుత టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండెటి రాజు యాదవ్ పార్టీ నాయకులు చెల్ల గురుగుల తిరుపతి సాంబ య్య బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు కొమరం సిద్దు మాజీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## ఇన్‌స్టాగ్రామ్ రీల్ నమ్మి విషపు వంటకం... ఉమ్మెత్త పువ్వు కూర తిని నలుగురి ప్రాణాలు ప్రమాదంలో!

**సోషల్ మీడియా సూచనలు అంధంగా అనుసరించొద్దని వైద్యుల హెచ్చరిక**

**మన దునియా,కాకినాడ:మే 05**





సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకు పెరుగుతూ ప్రజల జీవనశైలిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లలో వచ్చే రీల్స్‌ను చూసి చాలామంది ఆలోచించకుండా అనుసరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వినోదం కోసం రూపొందించిన వీడియోలు, తెలియని వ్యక్తులు ఇచ్చే సలహాలు కొన్నిసార్లు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి.ఇటీవల అలాంటి సంఘటనే వెలుగుచూసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చూసిన ఒక వంటకాన్ని అనుసరించి ఉమ్మెత్త పువ్వుతో కూర వండుకుని తిన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గంగాభవాని, వీరలక్ష్మి, వీరబ్బు, జయలక్ష్మి అనే కుటుంబ సభ్యులు ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు హైదరాబాద్‌లో నివసిస్తుండగా, అమ్మవారి జాతర సందర్భంగా తమ స్వగ్రామమైన ఎర్రంపాలెంకు వచ్చారు.సోషల్ మీడియాలో చూసిన వీడియోలో "ఉమ్మెత్త పువ్వు కూడా ఆకుకూరల మాదిరిగానే పోషకాలు ఇస్తుంది" అనే తప్పుదారి పట్టించే సమాచారాన్ని నమ్మి కూర వండుకుని తిన్నారు. అయితే, ఆ వంటకం తిన్న కొద్దిసేపటికే వారికి వాంతులు, తలనొప్పి, గుండె వేగం పెరగడం వంటి లక్షణాలు కనిపించాయి. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం కాకినాడ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.వైద్యుల ప్రకారం, ఉమ్మెత్త పువ్వు అనేది సాధారణంగా ఉమ్మెత్త (దత్తూరా) జాతికి చెందిన మొక్క. ఇందులో ఉండే ఆల్కలాయిడ్లు (అట్రోపిన్, స్కోపోలమైన్ వంటి రసాయనాలు) మన శరీరానికి తీవ్ర విషపూరితంగా పనిచేస్తాయి. ఇవి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి భ్రమలు, గుండె వేగం పెరగడం, తీవ్రమైన పరిస్థితుల్లో ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ మొక్కకు ప్రత్యేకమైన విరుగుడు లేకపోవడం మరింత ప్రమాదకరం.నిపుణులు చెబుతున్నదేమిటంటే సోషల్ మీడియాలో కనిపించే ప్రతి వీడియోను నమ్మకూడదు. ముఖ్యంగా ఆరోగ్యం, ఆహారం, వైద్యం వంటి విషయాల్లో నిపుణుల సలహా లేకుండా ప్రయోగాలు చేయడం ప్రమాదకరం. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టే కొన్ని మొక్కలు ఔషధ గుణాలు కలిగి ఉన్నప్పటికీ, వాటిని సరైన విధంగా గుర్తించడం, వాడటం గురించి అవగాహన అవసరం.ఈ ఘటన మరోసారి సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్త అవసరాన్ని గుర్తుచేస్తోంది. "వీడియో చూసి వెంటనే ప్రయత్నించడం కాకుండా, నిజానిజాలు తెలుసుకోవడం ముఖ్యం" అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఆటోతో ఢీకొట్టి నిలువరించిన తీరు.. సీసీటీవీలో వెలుగుచూసిన సాహసం

**సన్మానించిన నగర సీపీ సజ్జనర్.. నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేత..!**

**మన దునియా,హైదరాబాద్:మే 05**

నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. కత్రతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు. ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ మంగళవారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్ లో ప్రత్యేకంగా సన్మానించారు. ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగం బజార్ జిన్సీ చౌరాహా ప్రాంతంలో శ్రీమతి మంజు ఓమ్లుతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్‌పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా గమనించారు.సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్‌ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కిందపడేశారు. ఆ సమయంలో నిందితుడు కత్రతో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు.కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు. నేరం జరుగుతున్నప్పుడు భయపడకుండా, మహమ్మద్ జాహెర్ వలె ధైర్యంతో స్పందించి వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని నగరవాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.కాగా, డబీర్ పూరకు చెందిన రౌడీ షీటర్ పై గోషా మహల్ పీఎస్ లో కేసు నమోదు చేసి.. అరెస్ట్ చేశారు. అతడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 16 కేసులున్నాయి. ఈ సన్మాన కార్యక్రమంలో గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్ర మోహన్, గోషామహల్ ఎస్‌హెచ్‌వో శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అధికారం దక్కిన విజయ్... కుటుంబం చేరువవుతుందా?

## రాజకీయ విజయంతో వ్యక్తిగత జీవితం చర్చనీయాంశం

మన దునియా,చెన్నై:మే 05

తమిళనాడు రాజకీయాల్లో సంచలన విజయాన్ని నమోదు చేస్తూ సినీ నటుడు విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయన స్థాపించిన తమిళగ వెత్రికళగం పార్టీ ప్రారంభ ధోరణుల నుంచే ఆధిపత్యం చాటుకుంటూ 100 సీట్ల మార్కును దాటి, మ్యాజిక్ సంఖ్య 118ను ఈజీగా అధిగమించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఒకప్పుడు సినిమా థియేటర్ల వద్ద క్యూ కట్టిన జనం ఇప్పుడు ఓట్ల వర్షం కురిపించి విజయ్‌ను నేరుగా అసెంబ్లీకి పంపించారు.ఈ ఎన్నికల్లో సుమారు 85 శాతం ఓటింగ్ నమోదవ్వడం, ముఖ్యంగా మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా తరలి రావడం రాష్ట్రంలో మార్పు కోసం ఉన్న ఉత్సాహాన్ని స్పష్టంగా చూపించింది. మహిళా సంక్షేమ హామీలు విజయ్ విజయంలో కీలక పాత్ర పోషించాయి.ఇదిలా ఉండగా, విజయ్ వ్యక్తిగత జీవితం కూడా ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. ఆయన భార్య సంగీత గత కొంతకాలంగా ఆయనకు దూరంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం విజయ్ ముఖ్యమంత్రి అవుతున్న నేపథ్యంలో ఆమె మళ్లీ ఆయన దగ్గరకు వస్తుందేమో అన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో గట్టిగా వినిపిస్తోంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు.మరోవైపు నటి త్రిషతో విజయ్ సాన్నిహిత్యం గురించి గతంలో వచ్చిన వదంతులు కూడా మళ్లీ చర్చకు దారి తీస్తున్నాయి. ఈ అంశాలన్నీ ఇప్పటికీ అధికారికంగా నిర్ధారించబడని ప్రచారంగానే ఉన్నప్పటికీ, ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.ఇక విజయ్ కుటుంబానికి సంబంధించి మరో అంశం కూడా సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది. కొడుకు తండ్రికి దూరమైన తర్వాత తన పేరులో నుంచి తండ్రి పేరు తీసివేశాడనే విమర్శలు అప్పట్లో వినిపించాయి. ఇప్పుడు విజయ్‌కు వచ్చిన రాజకీయ హోదా, ప్రజాదరణ నేపథ్యంలో "తండ్రి దగ్గరకు మళ్లీ చేరుతాడా?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తండ్రి--కొడుకు సంబంధం మళ్లీ సవ్యంగా మారవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు




.రాజకీయంగా చూస్తే విజయ్ ప్రయాణం స్పష్టమైన ప్రణాళికతో సాగింది. 2009లో అభిమాన సంఘాలను "విజయ్ మక్కల్ ఇయక్కం"గా మార్చి ప్రజాసేవలోకి అడుగుపెట్టిన ఆయన, 2024లో తమిళగ వెత్రికళగం పార్టీని స్థాపించారు. "సినిమా నా వృత్తి -- రాజకీయాలు నా బాధ్యత" అనే నినాదంతో యువతలో విపరీతమైన స్పందన తెచ్చుకున్నారు.సామాజిక న్యాయం, లౌకికవాదం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, నీట్ పరీక్ష రద్దు, విద్యను రాష్ట్ర జాబితాలోకి తీసుకురావడం, మహిళా సంక్షేమం, యువత ఉపాధి వంటి కీలక అంశాలపై గళమెత్తారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఆర్థిక సాయం, పేదల పెళ్లిళ్లకు బంగారం వంటి హామీలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి.ఈ ఎన్నికల్లో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ ఓటమి పాలవ్వడం, అలాగే ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన నియోజకవర్గంలో కఠిన పోటీని ఎదుర్కోవడం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద మార్పుకు సంకేతంగా భావిస్తున్నారు. మొత్తానికి, సినిమా నటుడిగా ప్రారంభమైన ప్రయాణాన్ని రాజకీయ నాయకుడిగా కొత్త దిశలో నడిపిస్తున్న విజయ్ ముందున్న సవాళ్లు మాత్రం చిన్నవి కావు. నీటి ఎద్దడి, నిరుద్యోగం, అవినీతి వంటి సమస్యలపై ఆయన ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది కీలకం. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటారా లేదా అనేది రాబోయే కాలమే నిర్ణయించాలి.


# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన అవమానపరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్**

**మన దునియా,నర్సంపేట, వరంగల్ జిల్లా:మే 05**



నర్సంపేట పట్టణంలోని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ కార్యాలయంలో కపత్రిక ప్రకటన ద్వారా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రజ్ఞశాలి అఖండ విప్లవ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసి నీచమైన చర్యలు చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ రాజకీయ కక్షల కోసం మహనీయులను అవమానపరచడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలపై దాడి చేయడం అంటే ఈ దేశ రాజ్యాంగంపై దాడి చేయడమే అని హెచ్చరిస్తూ ఖబర్దార్ రాజకీయ నాయకుల్లారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల జోలికొస్తే ప్రజల చేతిలో శిక్షించక తప్పదని హెచ్చరిస్తూ ఇట్టి విషయంపై మహబూబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు వెంటనే స్పందించి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అనేది కేవలం ఒక విగ్రహాన్ని అవమానపరచడం మాత్రమే కాదు అది ప్రజాస్వామ్యం విలువలపై దాడి చేసినట్టు అని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే పోలీసు అధికారులు స్పందించి నేరస్తులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆవేదన వ్యక్తం చేస్తూ పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడారు




# అక్రమ పశువుల రవాణాపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు

**గోవిందరావుపేట**

**పస్రా ఎస్సై తాజుద్దీన్**

అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో గోవిందరావుపేట మండలంలో ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో, ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సోమలగడ్డ క్రాస్ వద్ద ఈ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి వాహనాలపై విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఈ నెల 27న జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు.చెక్‌పోస్ట్ వద్ద 24 గంటల నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. మూగజీవాలను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పశువులను కబేళాలకు తరలించే ప్రయత్నాలు చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.




## విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ

**మన దునియా,ఢిల్లీ:మే 05**




ఢిల్లీ: విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2026 జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లను విశాఖ జోన్ పరిధిలోకి తీసుకొచ్చింది.2019 ఫిబ్రవరిలో కేంద్రం ఈ జోన్ ఏర్పాటుపై ప్రకటన చేసింది. తర్వాత అది ముందుకు సాగలేదు. చివరికి 2025 జనవరిలో డీపీఆర్కు ఆమోదం తెలిపి అదే నెలలో జోనల్ కార్యాలయం భవన నిర్మాణానికి ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. తాజాగా కీలకమైన గెజిట్ నోటిఫికేషన్ రావడంతో అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.ఈ జోన్ కార్యకలాపాలకు కీలక అధికారుల నియామకం ఇప్పటికే పూర్తయింది. ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారుల నియామకం పూర్తయింది. ఇతర డివిజన్ల నుంచి ఆప్షన్లు కోరగా 3వేల మంది విశాఖ జీఎం కార్యాలయం పరిధిలో పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. జీఎం కార్యాలయంలో 1200 మంది అవసరం, జోన్ అంతటా 17వేల మంది వరకు పనిచేస్తారు.

## కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్‌కు లేదా: బండి సంజయ్

**మన దునియా,హైదరాబాద్:మే 05**




కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌తో బేరం కుదరలేదా ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు. కొనుగోళ్లు వెంటనే జరపాలని కోత పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. మోదీని చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## హన్మకొండ : టీజీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ వరంగల్ రీజియన్ సెక్రటరీ యాకస్వామి అన్న జన్మదిన వేడుకలు ఘనంగా

**టీజీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ**

**మన దునియా, వరంగల్:మే 05**



వరంగల్ రీజియన్ సెక్రటరీ యాకస్వామి అన్న జన్మదిన వేడుకలు ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఎన్ ఎమ్ యు సంఘానికి చెందిన నాయకులు, కార్మికులు, అభిమానులు హాజరై యాకస్వామి అన్నకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.వేడుకలలో భాగంగా యాకస్వామి అన్నకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, యాకస్వామి అన్న కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వంలో కార్మికులు ఐక్యంగా ముందుకు సాగుతున్నారని అభినందించారు.ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, అందరూ ఆనందంగా పాల్గొన్నారు. యాకస్వామి అన్నకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని కోరుకుంటూ కార్యక్రమాన్ని ముగించారు.

## పేకాట శిబిరంపై సీసీఎస్ పోలీసుల దాడి -- 6 మంది అరెస్ట్.

**మన దునియా,మహదేవ్‌పూర్: మే 05**




జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు,అక్రమ కార్యకలాపాలపై కొనసాగుతున్న ప్రత్యేక దాడులలో భాగంగా సీసీఎస్ సీఐ రమేష్ గారి ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసులు ఈ రోజు సాయంత్రం మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబటిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.33,470 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ చేసిన నిందితులను మరియు స్వాధీనం చేసిన వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వారికి అప్పగించారు.జిల్లాలో పేకాట శిబిరాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# భద్రకాళి బండ్ అభివృద్ధి పనులకు శ్రీకారం

## పైడిపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభం

**మన దునియా,వరంగల్:మే 05**



గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీడబ్ల్యూఎస్‌సీఎల్) ఆధ్వర్యంలో బల్దియా పరిధి 29వ డివిజన్‌లోని భద్రకాళి బండ్ (పోతన రోడ్డు వైపు)పై స్మార్ట్ సిటీ నిధులతో రూ. 84.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శ్రీకారం చుట్టారు. అనంతరం నగర పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగర అభివృద్ధికి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు కీలకంగా మారుతున్నాయని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్/బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కార్పొరేటర్ జున్ను శిభారాణి తదితరులు పాల్గొన్నారు.

# నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.

# పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.

# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




# వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.



# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number



# సంజూ శాంసన్ విధ్వంసం.. ఢిల్లీపై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం**

**విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగిన సంజూ శాంసన్ (87 నాటౌట్)**

**156 పరుగుల లక్ష్యాన్ని 17.3 ఓవర్లలోనే ఛేదించిన చెన్నై**

**మూడో వికెట్‌కు 114 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పిన శాంసన్, కార్తీక్ శర్మ**

**ఢిల్లీ జట్టులో పోరాడిన సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సంజూ శాంసన్ (87 నాటౌట్; 52 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో, ఢిల్లీ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని చెన్నై 17.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. చెన్నై బౌలర్ల క్రమశిక్షణతో కూడిన బౌలింగ్ ముందు ఢిల్లీ టాపార్డర్ తడబడింది. అయితే, చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (38), సమీర్ రిజ్వీ (40 నాటౌట్) పోరాడటంతో ఢిల్లీ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకి ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (6), ఉర్విల్ పటేల్ (17) త్వరగా పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన సంజూ శాంసన్, కార్తీక్ శర్మ (41 నాటౌట్; 31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు అజేయంగా 114 పరుగులు జోడించి జట్టుకు సునాయాస విజయాన్ని అందించారు. శాంసన్ తన మెరుపు బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు.



# ఢిల్లీని ఆదుకున్న రిజ్వీ, స్టబ్స్... సీఎస్కే ముందు ఓ మోస్తరు టార్గెట్

**చెన్నైతో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ**

**ఆదిలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ క్యాపిటల్స్**

**ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ ఆదుకోవడంతో మోస్తరు స్కోరు**

**చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్‌కు రెండు వికెట్లు**

**ఢిల్లీ 20 ఓవర్లలో 155/7.. చెన్నై లక్ష్యం 156 పరుగులు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. సొంత మైదానం అరుణ్ జైట్లీ స్టేడియంలో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. సమీర్ రిజ్వీ (40 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ (38) కీలక ఇన్నింగ్స్‌లతో జట్టును ఆదుకున్నారు.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. పవర్ ప్లే ముగిసేసరికి ఓపెనర్లు పతుమ్ నిస్సంక (19), కేఎల్ రాహుల్ (12) పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (13), నితీశ్ రాణా (15), కెప్టెన్ అక్షర్ పటేల్ (2) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో ఢిల్లీ 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 65 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. స్టబ్స్ 31 బంతుల్లో 38 పరుగులు చేయగా, సమీర్ రిజ్వీ కేవలం 24 బంతుల్లో 4 సిక్సర్లతో అజేయంగా 40 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ రెండు వికెట్లతో రాణించగా, అకీల్ హోసేన్, ముఖేష్ చౌదరి, గుర్‌జప్‌నీత్ సింగ్, జేమీ ఓవర్‌టన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ 156 పరుగులు చేయాల్సి ఉంది.



# ఐపీఎల్ లో బుమ్రా ఘోర వైఫల్యాలకు కారణమేంటో చెప్పిన రవిశాస్త్రి!


**ఐపీఎల్ 2026లో బుమ్రా పేలవ ఫామ్‌పై రవిశాస్త్రి ఆందోళన**

**శారీరక శ్రమతో పాటు మానసిక అలసటే కారణమని వెల్లడి**

**బుమ్రాకు విశ్రాంతినివ్వాలని ముంబై ఇండియన్స్‌కు సూచన**

**ఈ సీజన్‌లో 10 మ్యాచ్‌ల్లో బుమ్రా తీసింది కేవలం 3 వికెట్లే**

**భవిష్యత్తులో కీలక టోర్నీలు ఉన్నాయని గుర్తుచేసిన శాస్త్రి**



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐపీఎల్ 2026లో పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడటంపై భారత మాజీ కోచ్ రవిశాస్త్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. బుమ్రా ప్రదర్శన క్షీణించడానికి శారీరక శ్రమతో పాటు మానసిక అలసట కూడా ప్రధాన కారణమని అభిప్రాయపడ్డాడు. రానున్న అంతర్జాతీయ షెడ్యూల్ దృష్ట్యా ముంబై ఇండియన్స్ జట్టులో బుమ్రా పనిభారాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని సూచించాడు.జియోహాట్‌స్టార్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో శాస్త్రి మాట్లాడుతూ, "గత 12 నెలలుగా భారత జట్టుతో బుమ్రాకు విపరీతమైన పనిభారం ఉంది. అతని ఇబ్బందులు శారీరకమైనవి మాత్రమే కాదు, మానసిక అలసట కూడా ఒక పెద్ద కారణం. ముంబై ఇండియన్స్ అతడిని జాగ్రత్తగా చూసుకోవాలి. రాబోయే రెండేళ్లలో వరుసగా టెస్ట్ సిరీస్‌లు, 50 ఓవర్ల ప్రపంచ కప్ ఉన్నాయి. కాబట్టి అతని ఫిట్‌నెస్, వర్క్ లోడ్ మెయింటెనెన్స్ జాగ్రత్తగా నిర్వహించాలి" అని స్పష్టం చేశాడు.ఈ సీజన్‌లో బుమ్రా గణాంకాలు చూస్తే శాస్త్రి ఆందోళనలో అర్థం కనిపిస్తుంది. ప్రపంచంలోని అత్యంత నమ్మకమైన బౌలర్లలో ఒకడైన బుమ్రా, ఈ ఐపీఎల్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి కేవలం 3 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఒక దశలో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. పొదుపుగా బౌలింగ్ చేస్తున్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం విఫలమవుతున్నాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ తీసి ఫామ్‌లోకి వస్తున్నాడనిపించినా, ఆ తర్వాత మళ్లీ తేలిపోయాడు.టెస్టులు, వన్డేలు, టీ20లు ఇలా మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు బుమ్రా చాలా కీలకం. ఈ నేపథ్యంలో కీలక టోర్నీలకు ముందు అతనిని కాపాడుకోవడం జట్టుకు ఎంతో అవసరమని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# తప్పక గెలవాల్సిన మ్యాచ్... సీఎస్కేతో పోరులో టాస్ నెగ్గిన ఢిల్లీ క్యాపిటల్స్

**చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్**

**తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్న కెప్టెన్ అక్షర్ పటేల్**

**గాయం నుంచి కోలుకుని జట్టులోకి తిరిగి వచ్చిన పేసర్ లుంగి ఎంగిడి**

**ప్లేఆఫ్స్ అవకాశాల కోసం ఇరు జట్లకు ఈ మ్యాచ్ అత్యంత కీలకం**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతోంది. అరుణ్ జైట్లీ స్టేడియంలో మంగళవారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న స్టార్ పేసర్ లుంగి ఎంగిడి ఈ మ్యాచ్‌తో తిరిగి జట్టులోకి వచ్చాడు.టాస్ గెలిచిన అనంతరం అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. "పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ నెమ్మదించే అవకాశం ఉంది, కాబట్టి ఆ ప్రయోజనాన్ని మా బౌలర్లకు ఇవ్వాలనుకుంటున్నాం. టోర్నీలో ఇది మాకు చాలా ముఖ్యమైన మ్యాచ్. అయితే పాయింట్ల గురించి ఎక్కువగా ఆలోచించి ఒత్తిడి పెంచుకోదల్చుకోలేదు. మెరుగైన క్రికెట్ ఆడటంపైనే దృష్టి పెట్టాం" అని వివరించాడు. గత నెల పంజాబ్‌తో మ్యాచ్‌లో తలకు గాయపడిన ఎంగిడి, పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో కైల్ జేమీసన్ స్థానంలో తుది జట్టులోకి వచ్చాడని అక్షర్ తెలిపాడు. మరోవైపు, తాము కూడా టాస్ గెలిస్తే ముందుగా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ చెప్పాడు. పేస్ ఆల్‌రౌండర్ రామకృష్ణ ఘోష్ గాయంతో టోర్నీకి దూరం కావడంతో, అతని స్థానంలో అకీల్ హోసేన్, గుర్జప్‌నీత్ సింగ్‌లను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపాడు. గత కొన్ని మ్యాచ్‌లుగా తమ జట్టు ప్రదర్శన మెరుగైందని, అదే ఊపును కొనసాగించాలని ఆశిస్తున్నట్లు రుతురాజ్ పేర్కొన్నాడు.

తుది జట్లు:

చెన్నై సూపర్ కింగ్స్: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఉర్విల్ పటేల్, కార్తీక్ శర్మ, డివాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, అకీల్ హోసేన్, నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, ముఖేష్ చౌదరి, గుర్జప్‌నీత్ సింగ్.ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: శివమ్ దూబే, ప్రశాంత్ వీర్, మాట్ షార్ట్, ఆకాశ్ మధ్వల్, సర్ఫరాజ్ ఖాన్.ఢిల్లీ క్యాపిటల్స్: కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), పతుమ్ నిస్సంక, కరుణ్ నాయర్, ట్రిస్టన్ స్టబ్స్, నితీశ్ రాణా, అక్షర్ పటేల్ (కెప్టెన్), అశుతోష్ శర్మ, లుంగి ఎంగిడి, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, టి.నటరాజన్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: విప్రజ్ నిగమ్, సమీర్ రిజ్వీ, అభిషేక్ పోరెల్, అకిబ్ నబీ దార్, డేవిడ్ మిల్లర్.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ‘మైసా’ కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక!



కేరళలో జరిగిన లాంగ్ షెడ్యూల్ ముగింపు

గిరిజన యువతిగా సరికొత్త పాత్రలో రష్మిక

హై-ఆక్టేన్ స్టంట్స్ కోసం బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ

విజయ్ దేవరకొండ, షాహిద్ కపూర్‌లతోనూ కొత్త సినిమాలు

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం ‘మైసా’కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది.‘మైసా’ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి ‘కాక్‌టెయిల్ 2’లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి ‘రణబాలి’ అనే పీరియడ్ డ్రామాలో కూడా ఆమె కనిపించనున్నారు.

## మెట్ గాలాలో ఇషా అంబానీ రాయల్ లుక్.. 1800 క్యారెట్ల వజ్రాల బ్లౌజ్.. నిజాం కాలపు నగల మెరుపు!


మెట్ గాలా వేదికపై భారతీయ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన ఇషా

ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా రూపొందించిన ప్రత్యేక చీరలో మెరిసిన ఇషా అంబానీ

అంతర్జాతీయ వేదికలపై భారతీయ డిజైనర్ల దుస్తులనే ధరిస్తున్న ఇషా

మెట్ గాలా 2026 వేదికపై రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ ముద్దుల తనయ ఇషా అంబానీ తన అద్భుతమైన వస్త్రధారణతో భారతీయ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పారు. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా రూపొందించిన ప్రత్యేకమైన చీరకట్టులో ఆమె మెరిసిపోయారు. ఈ చీరపై చేత్తో చిత్రించిన ‘పిచ్వాయ్’ (ౡఅఎష్ట్రఝుఅ) కళాఖండాలు అందరినీ ఆకట్టుకున్నాయి. న్స్ రీటెయిల్ సంస్థ ‘స్వదేశ్’కు కళాకారులు స్వచ్ఛమైన బంగారు తీగలతో నేసిన అంచు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ 1800 క్యారెట్ల వజ్రాలు, ఎమరాల్డ్స్, పోల్కీ నగలతో మెరిసిపోవడమే కాకుండా... అందులో నిజాం నవాబుల నాటి అరుదైన ‘సర్ పేచ్’ (ఝుతీజూవఎష్ట్ర) ఆభరణాన్ని చేర్చడం ఒక చారిత్రాత్మక స్పర్శను ఇచ్చింది. ఈ ఆభరణాలన్నీ తన తల్లి నీతా అంబానీ కలెక్షన్ లోనివని ఇషా పేర్కొన్నారు.వీటితో పాటు, సుబోధ్ గుప్తా రూపొందించిన క్రోచెట్ బ్యాగ్‌లో మామిడి పండును పట్టుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సౌరభ్ గుప్తా పేపర్, ఇత్తడితో రూపొందించిన ‘గజ్రా’ను తలలో అలంకరించుకోవడం ద్వారా ఆమె భారతీయ మూలాలను అద్భుతంగా ప్రతిబింబించారు. అంతకుముందు జరిగిన ప్రీ-మెట్ గాలా పార్టీలో కూడా భారత్‌లోని 26 రకాల విభిన్న ప్రాంతీయ హస్తకళల బోర్డర్లతో రూపొందించిన డ్రెస్‌ను ధరించి ఆమె అందరినీ ఆశ్చర్యపరిచారు. గత మూడేళ్లుగా రాహుల్ మిశ్రా, అనామికా ఖన్నా వంటి భారతీయ డిజైనర్ల దుస్తులనే ధరిస్తూ, ఇషా అంబానీ అంతర్జాతీయ వేదికపై భారతీయ ఫ్యాషన్‌కు బలమైన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.





# ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు: ‘అగ్లీ స్టోరీ’పై అవికా గోర్

‘చిన్నారి పెళ్లికూతురు’, ‘ససురాల్ సిమర్ కా’ వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, ఉయ్యాల జంపాల వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి.. అవికా గోర్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా తెలుగు చిత్రం ‘అగ్లీ స్టోరీ’. తాజాగా ఈ చిత్రం గురించి అవికా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమా విషపూరిత (టాక్సిక్) ప్రేమకథలను గ్లామర్‌గా చూపించబోదని, వాటి వాస్తవ పరిణామాలను మాత్రమే ఆవిష్కరిస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అవికా గోర్ మాట్లాడుతూ, “టాక్సిక్ బంధాలను ఆకర్షణీయంగా చూపించే ఉద్దేశం మాకు లేదు. అలాంటి సంబంధాలు ఒక వ్యక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వాస్తవికంగా చూపించాలనుకున్నాం. అందుకే దానివల్ల కలిగే అసౌకర్యం, గందరగోళం, భావోద్వేగ నష్టం వంటి పర్యవసనాలపైనే దృష్టి సారించాం. పైకి అది అభిరుచిలా కనిపించినా, అది ఆరోగ్యకరం కాదనే సత్యాన్ని మా కథ చెబుతుంది” అని వివరించారు.కథ చెప్పడంలో ప్రేక్షకులకు నిజాయతీగా ఉండటమే నటిగా తన బాధ్యత అని ఆమె అన్నారు. “ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు. ఈ కథ ఆ పని చేయదని నేను నమ్ముతున్నాను” అని అవికా తెలిపారు. ప్రణవ్ స్వరూప్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రియా జియా ప్రొడక్షన్స్ పతాకంపై సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రంలో రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించగా, శ్రీ సాయి కుమార్ దార సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com